### భూ హక్కుదారులం మేమే..

# న్యాయం చేయండి

## విలేకరుల సమావేశంలో బాధితులు ఉప్పెర్ల కొండలరావు, జిల్లెపల్లి సైదులు



**ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 13, కెరటం న్యూస్**

ఖమ్మం నగర పరిధిలోని సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో సర్వేనెంబర్ 235 లో 804 గజాలు గల తమ సొంత స్థలములో కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బాధితులు ఉప్పెర్ల కొండల్ రావు, జిల్లేపల్లి సైదులు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో గల సర్వేనెంబర్ 235 లో 804 గజాల స్థలమును ఉప్పెర్ల కొండల్ రావు, జిల్లేపల్లి సైదులు, ఎం కిషోర్ కుమార్ అనే ముగ్గురం కొనుగోలు చేసి ఖమ్మం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని హక్కుదారులుగా ఉన్నామన్నారు. ఈ స్థలంపై ఎటువంటి సంబంధంలేని డాక్టర్ మోపర్తి సురేష్ బాబు, డాక్టర్ పూర్ణిమ, పుట్టగుంట శ్రీనివాస్ బాబు అనే వ్యక్తులు కొందరు గుండాలు, రౌడీలు, ప్రైవేటు వ్యక్తులను మోహరించి తమ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా భూమి సర్వే నెంబర్ 235. మా స్థలం పైకి వచ్చే వారి సర్వే నెంబర్ 237 అని తెలిపారు. మా సర్వే నెంబర్ కు వాళ్ల సర్వే నెంబర్ కు ఎటువంటి సంబంధం లేదని తెలిసినప్పటికీ నిర్మాణం చేపట్టేటప్పుడు సర్వే చేయించకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తూ.. పలుకుబడి ఉందని, ఏమి చేయలేమని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. అంతటితో ఆగకుండా రాత్రికి రాత్రే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వెల్లబుచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ.. వ్యవస్థలను కూడా మేనేజ్ చేస్తూ తమకు చెందిన రిజిస్ట్రేషన్ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీనిపై జరిగిన పరిణామాలపై ఈ నెల 7న ఖమ్మం 1వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. నగరపాలక, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో పాటు కొందరి పోలీస్ సిబ్బందిని పక్కదారి పట్టించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా ఆక్రమణ దారులకు సహకరించే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. తమది కానీ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. సర్వే నెంబర్ 237 లో పర్మిషన్ తీసుకొని పక్కనే ఉన్న మా స్థలం సర్వే నెంబర్ 235 లో నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు నిలిపివేసి, 'రీ' సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని బాధితులు విలేకరుల సమావేశంలో వేడుకున్నారు.

### డివిజనల్ రైల్వే మేనేజర్ గుప్తాకు

## మజ్దూర్ యూనియన్ ఘనసన్మానం



**ఖమ్మం, డిసెంబర్ 13: కెరటం న్యూస్**

సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఏకే గుప్తా మంగళవారం ఖమ్మం రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు. పలు సమస్యలపై ప్రశ్నించారు. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ మధిర బ్రాంచ్ చైర్మన్ డి వెంకట్ ఆధ్వర్యంలో డివిజనల్ రైల్వే మేనేజర్ గుప్తాను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం మధిర బ్రాంచ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అందుకు రైల్వే మేనేజర్ గుప్త సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ జి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఎస్ కె ముస్తాఫా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీలో

# ఖమ్మం రీజియన్ కు సముచిత స్థానం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిశెంబర్ 10,11 తేదీ(శని,ఆదివారాలు) లలో రెండు రోజుల పాటు జరిగిన ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర తృతీయ మహాసభలో 19 మంది నూతన కార్యవర్గంతో రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనది. అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర తృతీయ మహాసభలకు గ్రేటర్



హైదరాబాద్ జోన్ కమిటీ ఆతిథ్యం ఇచ్చింది. మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన రాష్ట్ర కమిటీలో ఖమ్మం రీజియన్ కు సముచిత స్థానం లభించింది. నూతన రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా అల్లంశెట్టి వెంకటేశ్వర్లు (ఖమ్మం) ఉప ప్రధాన కార్యదర్శిగా గడ్డం లింగమూర్తి (ఖమ్మం) రాష్ట్ర కార్యదర్శిగా జెల్లా పద్మావతి (మధిర) ఎన్నికయ్యారు. ఆర్టీసీ కార్మికోద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో, ఐక్యపోరాటాల నిర్మాణంలో సుదీర్ఘ అనుభవం కలిగిన లింగమూర్తి వెంకటేశ్వర్లు, పద్మావతి లు రాష్ట్ర కార్యవర్గం కు ఎన్నిక కావటం సంతోషకరమని రాష్ట్రస్థాయిలో ఎస్ డబ్ల్యూ ఎఫ్





అభివృద్ధి, నిర్మాణంలో కార్మిక సమస్యల పరిష్కారంలో నూతన నాయకత్వం క్రియాశీలక పాత్ర పోషించాలని ఖమ్మం రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంబాబు, పిట్టల సుధాకర్,ఖమ్మం డిపో అధ్యక్ష, కార్యదర్శులు సిరిపురపు సీతారామయ్య, గుండు మాధవరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం రీజియన్ నుండి వారి ఎన్నిక పట్ల ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.